AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.**34**/ఎస్.పి/తెలంగాణ తేది: **05-11-2020**

జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులకు

ఆత్మీయ సాయిరాం!

## ప్రపంచవ్యాప్త అఖండ భజన – నిర్వహణ:

ప్రపంచ వ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో ప్రతి సంవత్సరము నిర్వహింపబడు అఖండ భజన రెండవ శనివారం (ది.**14-11-2020**) సాయంత్రము గం.**6:00**లకు ప్రారంభమై ఆదివారం (ది.**15-11-2020**) సాయంత్రము గం.**6:00**లకు సమాప్తి అవుతుందన్న విషయము అందరకూ విదితమే.

1. అఖండ భజన ప్రారంభానికి ముందు తప్పక అఖండజ్యోతి వెలిగించుకోవాలి. అఖండ భజన పూర్తి అయ్యేవరకు జ్యోతి వెలుగునట్లు జాగ్రత్త తీసుకోవాలి.
2. గతములో మాదిరిగనే ఈ సంవత్సరం కూడా మందిరాలలో అఖండ భజన నిర్వహించుకొనగలిగిన వారు ఆ విధముగానే **24** గంటలు అఖండ భజన నిర్వహించు కోవచ్చు. (కోవిడ్ సందర్భంగా జారీ కాబడిన జాతీయ మరియు రాష్ట్ర నిబంధనలను అనుసరిస్తూ).
3. అలాంటి అవకాశము లేనివారు తమ ప్రాంతాల్లో పరిస్థితిని బట్టి ఇంకా మందిరములు, సమితీలు, భజన కేంద్రములు ప్రారంభం చేయని సమితీలు ఆయా సమితి, అనుబంధ భజన మండలిలు తమకు అనుకూలమైన పద్ధతులలో **24** గంటలు అఖండ భజన నిర్వహించుకోవలెను.

– రెండవ పేజీ

4. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, సమితి పరిధిలోగల ప్రతి సాయి కుటుంబం తమ తమ గృహములలో ప్రణాళికాబద్ధంగా అంతరాయం కలుగకుండా అఖండ భజనను నిర్వహించుకోవచ్చు. ఇందుకుగాను సమితి నిర్వాహకులు భజనలు పాడగల్గిన కుటుంబాలను ఎంపిక చేసుకొని ఒకరి ఇల్లు తరువాత మరొకరి ఇంట్లో కేటాయించిన సమయంలో ఈ అఖండ నామసంకీర్తనను నిర్వహించుకోవడానికి తగువిధముగా ఏర్పాట్లు చేసుకోవచ్చును.

5. ఈ విధమైన 24 గంటల ప్రణాళికను విరామం రాకుండా సమితి కార్యకర్తలు సరైన ప్రణాళికను ముందుగానే రూపొందించుకోవాలి.

6. అఖండ భజనను ఆన్ లైన్ ద్వారా నిర్వహించదలచినవారు ఎవరి తర్వాత ఎవరు పాడాలి అన్న లిస్ట్ ముందే తయారు చేసుకొని అందరి సభ్యులకు తెలియపరచి అంతరాయం లేకుండా 24 గంటలు భజన కొనసాగేలా శ్రద్ధ వహించాలి.

7. ఈ మాధ్యమాలలో ప్రవేశమూ, ప్రావీణ్యత కలిగియున్న వారు ఈ రూపకల్పనలో సమితులకు సహాయం చేసి కార్యక్రమంలో అంతరాయం కలుగకుండా జాగ్రత్త తీసుకోవాలి.

8. జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు ఈ సంవత్సరం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పరమ పవిత్రమైన, లోక కళ్యాణం నిమిత్తం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహింపబడు 24 గంటల అఖండ భజన ప్రతి సమితి, భజన మండలిలో అత్యంత భక్తి, శ్రద్ధలతో తప్పక నిర్వహించుకునేలా ప్రోత్సహించ గలరని మనవి.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్